# 29

# దేవునియందు విశ్వాసముంచిన రాజు

## యూదా రాజైన హిజ్కియా

## (2 రాజులు 18-20)

క్రీ.పూ.[1] ఎనిమిదవ శతాబ్దపు తరువాత భాగములో దక్షిణ రాజ్యముమీద హిజ్కియా పరిపాలించాడు. యూదా చరిత్రలో ఇతడు మంచి రాజులలో ఒకడు. లేఖనాలు ఇతని పరిపాలనను గురించి "తమ పితరుడైన దావీదు చేసినట్లు అతడు యెహోవా దృష్టికి పూర్ణముగా నీతి ననుసరించెను" (2 రాజులు 18:3) ని సంక్షేపించెను (2 దినవృత్తాంతములు 29:2 కూడ చూడుము). అతని శ్రేష్ఠమైన సమ్మతి పరిమాణపు రహస్యం తరువాత రెండు వచనాలలో ఇవ్వబడినది:

> ఆతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినవాడు; అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడునులేడు. అతడు యెహోవాతో హత్తుకొని, ఆయనను వెంబడించుటలో వెనుకు తీయక ఆయన మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని గైకొనుచుండెను (2 రాజులు 18:5, 6).

అతని రాజిరకపు సమయములో హిజ్కియా అనేక క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాడు, అయితే వాటిలో ఒకొక్క దానిని దేవునియందు విశ్వాసముంచి ఎదుర్కొన్నాడు.

### మతపరమైన ఇబ్బంది

హిజ్కియా సింహాసనానికి వచ్చిన తరువాత, అతడు ఎదుర్కొనిన మొదటి ఇబ్బంది మతపరమైన సమస్య. అతడు తన తండ్రి ఆహాజు తరువాత రాజయ్యాడు (2 రాజులు 18:1), అతడు అత్యంతమైన దుష్టరాజు. అతని ముందు తరువాత అనేక రాజులవలె, హిజ్కియా, మత భ్రష్టతను అనుమతించాలా లేక యూదా మత సంబంధ చెడును సరిచేయుటకు చర్యలు తీసుకోవాలా అని నిర్ణయించుకోవలసి వచ్చింది. హిజ్కియా పునరుద్ధరణ మార్గాన్ని ఎన్నుకొన్నాడు.

#### విగ్రహారాధనను తీసివేయుట

దేశంలోనుండి విగ్రహారాధనను తీసివేయుటకు హిజ్కియా చూచినట్లు 2 రాజులు 18:4 మనకు చెబుతుంది:

> ఉన్నత స్థలములను కొట్టివేసి విగ్రహములను పగులగొట్టి దేవతా స్తంభములను పడగొట్టి మోషే చేసిన ఇత్తడి సర్పమును చిన్నాభిన్నములుగా చేసెను. దానికి ఇశ్రాయేలీయులు నెహుస్తానను పేరుపెట్టి దానికి దూపము వేయుచు వచ్చి యుండిరి.

హిజ్కియా నాయకత్వము క్రింద ప్రజలు, "... యూదా దేశమందంతటను, బెన్యామీను, ఎఫ్రాయిము మనష్షే దేశముల యందంతటను ఉన్న విగ్రహాములను నిర్మూలముచేసి, దేవతా స్తంభములను ముక్కలుగా నరికి, ఉన్నత స్థలములను బలిపీఠములను పడగొట్టిరి; ..." (2 దినవృత్తాంతములు 31:1).

## మత సంబంధ అభ్యాసములో సంస్కరణ

దానితో పాటు, హిజ్కియా యెరూషలేము దేవాలయములోని ఆరాధనను పునరుద్ధరించాడు. హిజ్కియా మత సంబంధ పునరుద్ధరణను 2 దినవృత్తాంతములు పొడగించి ఇలా చెబుతుంది. "యెహోవా మందిరపు తలుపులు తెరచి వాటిని బాగుచేసి, ..." (29:3బి).[2] అతడు యాజకులను, లేవీయులను మందిరమును శుద్ధిచేయుటకు తమ్మును తాము పవిత్రపరచుకొనవలెనని అభ్యర్థించాడు (29:5–19). అతడు బలులనర్పించి, మందిరములో గొప్ప ఆరాధనా సేవను ప్రారంభించాడు, మరియు దేవునికి బలులు తీసుకొని రమ్మని ప్రజలకు చెప్పాడు (29:20–36). అప్పుడతడు గొప్ప పస్కా పండుగను నిర్వహించి, యూదా ప్రజలను మాత్రమే కాక, ఉత్తర గోత్రాలనుండి ఇశ్రాయేలీయులను కూడ పండుగకు రావలసినదిగా ఆహ్వానించాడు (ఇశ్రాయేలులో అనేకులు ఆ ఆహ్వానాన్ని తిరస్కరించారు; 30:10). ఇంకా, హిజ్కియా యాజకులను, లేవీయులను వారి వారి వరుసల ప్రకారం ఏర్పాటు చేశాడు (31:2) మరియు వారికి నిరంతర సహాయంగా వస్తు సామాగ్రిని సమకూర్చాడు (31:3–19). "... తన దేవుడైన యెహోవా దృష్టికి అనుకూలముగాను యదార్థముగాను నమ్మకముగాను పనిచేయుచు వచ్చెను. తన దేవుని ఆశ్రయంచుటకై ... తాను ఆరంభించిన ప్రతి పని అతడు హృదయపూర్వకముగా జరిగించి వర్ధిల్లెను" (31:20బి, 21).

హిజ్కియా మత సంబంధమైన పునరుద్ధరణను గూర్చి మూడు విషయాలు గమనించదగనవి ఉన్నాయి:

1. *పునరుద్ధరణ యొక్క ప్రాముఖ్యత.* యూదులు నడుస్తున్న మార్గములో వారిని నడవనిచ్చునట్లయితే, వారి ఉనికిని కొనసాగించుకొంటూ ఉండేవారు; అయితే వారు, ఆయన బోధల ప్రకారము మాత్రమే ఆరాధించే దేవుని ప్రజలై ఉండెవారు కారు. అలాంటి ప్రజలలో నుండి మెస్సీయ వచ్చి ఉండేవాడు కాదు.

2. *పునరుద్ధరణకు ఆధారం.* హిజ్కియా తన పునరుద్ధరణను ప్రారంభించక ముందు, యూదా మతము చెడిపోయినది, ఎందుకంటె, మోషే ధర్మశాస్త్రములో దేవుడు చేసిన మత ఏర్పాటు కొలతల ప్రకారం వారు లేరు. కాబట్టి, హిజ్కియా పునరుద్ధరణకు ధర్మశాస్త్రమే ఆధారమయింది. అతని గురి దేవుని ప్రజలను తిరిగి మోషే ద్వారా ఇవ్వబడిన ఆజ్ఞల వద్దకు తీసుకురావటమే.

3. *కొద్ది కాలము ఉండు స్వభావముగల పునరుద్ధరణ.* హిజ్కియా తరువాత దుష్టుడైన అతని కుమారుడు మనష్షే రాజయ్యాడు, మరియు హిజ్కియా మరణముతో అతడు స్థాపించిన పునరుద్ధరణ కూడ చనిపోయింది. యూదా ఇంతకు ముందు ఎంత దుర్మార్గంగా ఉందో తొందరగానే అంత దుర్మార్గంగా అయింది. ప్రజలు మొత్తంగా ఇంతకు ముందు రాజులచేత చెడిపోయారు. పునరుద్ధరణ కొరకైన హిజ్కియా ప్రయత్నాలు చెవిటి చెవులలో పడలేదు, కఠిన హృదయాలకు ఎక్కలేదు.

అయినప్పటికి, నాయకత్వమునకు పునరుద్ధరణకు హిజ్కియా ముందుకు సాగటం మనం గమనించాలి. చెడిపోయిన మత అభ్యాసాలలో నిమగ్నమైయున్న ప్రజలను అతడెదుర్కొన్నప్పుడు, యూదా మతము కొరకు దేవుని వాక్యాన్ని మాదరిగా ఉపయోగించుట ద్వారా సమస్యకు జవాబు అందించుటకు అతడు దేవునియందు నమ్మిక యుంచాడు.

**నేటికి సందేశం**

హిజ్కియా పునరుద్ధరణ మనకీ సందేశాన్నిస్తుంది: మతము చెడిపోయినప్పుడు, అది పునరుద్ధరించబడాలి! ఆ పునరుద్ధరణకు ఆధారం దేవుని వాక్యమై యుండాలి – ఈ రోజులలో, మోషే ధర్మశాస్త్రము కాదు, క్రీస్తు యొక్క నూతన నిబంధన! హిజ్కియా లాగా, మనము, దేవుని యందు నమ్మిక యుంచి ఆయన వాక్యము కొరకు చూచుట ద్వారా మత భ్రష్టత్వమునకు జవాబివ్వగలము. అయినప్పటికి, మన హృదయాలు ఆయనతో సరిగా లేనట్లయితే, మన మత అభ్యాసాలు పునరుద్ధరించుట ద్వారా దేవుడు సంతోషించడు! మత పునరుద్ధరణ హృదయములో ప్రారంభమవుతుంది.

## జాతీయ విపత్తు

హిజ్కియా సింహాసనానికి వచ్చినప్పుడు, మత సంబంధ విపత్తు మాత్రమే గాక జాతీయ విపత్తును కూడ ఎదుర్కొన్నాడు. జాతియొక్క సైనిక స్థితి అనిశ్చయముగా ఉన్నది.

**అష్షూరు బెదరింపు**

అష్షూరు రాజైన షల్మనేసెరు V మూడు సంవత్సరాలు ఇశ్రాయేలును ముట్టడించాడు మరియు సార్గాన్ II క్రీ.పూ. 722లో ఇశ్రాయేలును చెరగొని పోయాడు (2 రాజులు 18:9–11). ఆలాగే దక్షిణ రాజ్యము అష్షూరు అధికారమునకు లోబడి ఉంది. హిజ్కియా, తన పరిపాలనలో, "అష్షూరు రాజునకు సేవ చేయకుండ అతని మీద తిరుగబడెను" (18:7; చూడు 18:20[3]). అదే సమయంలో, హిజ్కియా ఫిలిష్తీయా భూభాగాన్ని జయించుట ద్వారా తన ప్రాబల్యాన్ని విస్తరింపజేసుకొన్నాడు (18:8). తత్ఫలితముగా, తరవాత అష్షూరు రాజైన సన్హెరీబు, యూదా మీద దండెత్తి యెరూషలేమును బెదిరించాడు (18:13). హిజ్కియా అతనికి వర్తమానము పంపి, "నా వలన తప్పు వచ్చినది; నా యొద్ద నుండి తిరిగి నీవు వెళ్లిపోయిన యెడల నా మీద నీవు మోపినదానిని నేను భరించుదునని" (18:14) చెప్పాడు. సన్హెరీబు హిజ్కియా నుండి పన్ను అంగీకరించినప్పటికి (18:14–16). ఆ పన్ను అష్షూరు రాజును తృప్తి పరచలేక పోయినది;[4] అందుకతడు రబ్షాకేతో పాటు అధికారులను[5] యెరూషలేము ప్రజలు రాజుకు లొంగిపోవాలని బలవంతము చేయుటకు పంపించాడు.

అప్పుడు రబ్షాకే, (బైబిలులో మంచి ఉదాహరణయైన సమ్మతింపజేయు బాషణను ఇక్కడ కనుగొంటాము) అష్షూరు రాజుకు లొంగిపొమ్మని యెరూషలేము ప్రజలను బలవంతపెట్టాడు. యూదులు విడుదల కోసం నిరీక్షించుటలో కారణం లేదని అతడు చెప్పడు. ఐగుప్తు నందు వారు నమ్మిక యుంచలేరని (18:21); లేక వారు దేవునియందు నమ్మిక యుంచారని అతడు చెప్పాడు. ప్రజలు దేవుని ఆరాధించే ఉన్నత స్థలాలను హిజ్కియా నాశనం చేశాడు (18:22). ఇంకా, వారు వారి సైనిక బలగము మీద నమ్మిక యుంచలేరు,

ఎందుకంటే, వాస్తవంగా వారు యుద్ధవీరులు కాదు అని వివరించాడు (18:23, 24ఎ). అతడింకా దేవుడే అష్షూరీయులను యూదా మీదికి వెళ్లమని చెప్పాడని చెప్పాడు (18:25). అతని మాటలు వింటున్న వారు, అరమియ భాషలో మాట్లాడమని అడిగినను, అతడు వినక పట్టణ గొడమీద నివాస ముందు యూదులందరూ అర్థం చేసుకొనునట్లు హెబ్రీ భాషలో మాట్లాడుటకు పట్టుబట్టాడు (18:26, 27). విడుదల కొరకు హిజ్కియాను నమ్ముకొనవద్దు, కాని అష్షూరు రాజైన సన్హెరీబునకు లొంగిపోతే, అతడు మిమ్మును అష్షూరుకు తీసుకొని వెళ్లి మీకు మంచి ప్రదేశాన్ని ఇచ్చి మిమ్మును బాగా ఆధరిస్తాడు అని అరచి చెప్పాడు (18:28–31). మరల, మీ దేవునియందు నమ్మికయుంచవద్దు, ఎందుకంటే ఇతర దేశపు దేవతలెవరూ తమ ప్రజలను అష్షూరు రాజు చేతినుండి విడిపించలేక పోయాయి. ఆలాగే మీ దేవుడు యెరూషలేమును విడిపించలేదు (18:33–35)[6] అని యెరూషలేము ప్రజలను బలవంత పెట్టినాడు.

### హిజ్కియా ప్రతిస్పందన, దేవుని ప్రత్యుత్తరము

ఆ సందేశం విన్న తరువాత, హిజ్కియా విషయం గ్రహించి కలత చెందాడు. "హిజ్కియా విని తన బట్టలు చింపుకొని గొనెపట్ట కట్టుకొని యెహోవా మందిరమునకు పోయి" (2 రాజులు 19:1). అతడు బహుగా వ్యసనపడి, తన రాజ్యం నాశనమై పోతుందేమో అని భయపడి, దేవుని వైపునకు తిరిగాడు. అతడు గృహనిర్వకుడగు ఎల్యాకీమును, శాస్త్రి షెబ్నాను, యాజకులలో పెద్దలను యెషియా యొద్దకు పంపించాడు. వీరు గొనెపట్ట కట్టుకొని అతని యొద్దకు వచ్చి సమాచారన్ని తెలియజేశారు (19:2):

> వీరు గొనెపట్ట కట్టుకొని అతని యొద్దకు వచ్చి అతనితో ఇట్లనిరి – హిజ్కియా సెలవిచ్చునదేమనగా – ఈ దినము శ్రమయు శిక్షయు దూషణముగల దినము; పిల్లలు పుట్ట వచ్చిరిగాని కనుటకు శక్తి చాలదు. జీవముగల దేవుని దూషించుటకై అష్షూరు రాజైన తన యజమానుని చేత పంపబడిన రబ్షాకే పలికిన మాటలన్నియు నీ దేవుడైన యెహోవా ఒక వేళ ఆలకించి, నీ దేవుడైన యెహోవాకు వినబడియున్న ఆ మాటలను బట్టి ఆయన అష్షూరురాజును గద్దించునేమో కాబట్టి నిలిచిన శేషము కొరకు నీవు హెచ్చుగా ప్రార్థన చేయుము (19:3, 4).

దేవుని యొద్దనుండి వచ్చిన సందేశముతో యెషయా ప్రతి స్పందించాడు. ఆయన నామమును అష్షూరు దూషించినందున, దేవుడు అష్షూరు రాజు తిరిగి తన దేశమునకు వెళ్లునట్లు చేయును, అక్కడతడు "ఖడ్గము చేత కూలును" (2 రాజులు 19:6, 7).

హిజ్కియా మరొక బెదరింపు సందేశాన్ని పొందినట్లు మనకు చెప్పబడినది (19:8–13). అష్షూరు బెదరింపులు కలిగియున్న పత్రికను రాజు తీసుకొని "యెహోవా సన్నిధిని దాని విప్పి పరచి" (19:14), విడుదల కొరకు దేవుని శ్రద్ధతో ప్రార్థించెను (19:15–19). దేవుడు యెషయాకు సందేశాన్ని ఇవ్వటం ద్వారా హిజ్కియాకు జవాబిచ్చాడు. యూదా చావక మిగిలి ఉంటుందని ఈ సందేశం ప్రకటిస్తుంది (19:20–31). అష్షూరు రాజు "ఈ పట్టణములోనికి రాడు; అతడు వచ్చిన దానినే తిరిగి వెళ్లును (19:32–34). ఆ రాత్రే అష్షూరు సైనికులు 1,85,000 మందిని చంపుట ద్వారా దేవుడు తన వాగ్దానమును నెరవేర్చాడు (19:35). కాబట్టి సన్హెరీబు, జడింపబడినవాడై యింటికివెళ్లాడు. వెంటనే అతడు తన సొంత కుమారుని

ద్వారా రహస్య హత్య కావింపబడ్డాడు (చూడు 19:36, 37). హిజ్కియా దేవునియందు నమ్మికయుంచాడు, దేవుడు దేశాన్ని విడిపించాడు!

### నేడు మనకొరకు సందేశం

అష్షూరు బెదరింపులకు హిజ్కియా ప్రతిస్పందన, అన్వయింపదగిన అనేక నీతి విధులను వివరిస్తుంది. (1) దేవుని ప్రజలను ఎదుర్కొనేవారు, నిజముగా దేవునినే ఎదుర్కొంటున్నారు, ఆయన వారినే బాధ్యులను చేస్తాడు. (2) జాతీయ విపత్తులో, దేశము దేవుని సహాయము కొరకు చూడాలి. సహజంగా, నేడు భూమి మీద ఏ దేశము కూడ పాతనిబంధనలో ఇశ్రాయేలు దేశానికి సాటిరాదు. దేవునికి ఇశ్రాయేలీయులు మంచి అన్వయింపు ఇబ్బందుల సమయములో సంఘము దేవుని సహాయము కొరకు చూడాలి. (3) ఒక వేళ గుర్తుంచుకొనవలసిన అతి ప్రాముఖ్యమైన సత్యము దేవుని ఎవరూ ఓడించలేరు: 1,85,000 మంది సైనికులు ఆయనకు సాటియైన వారు కారు! మనము గొప్ప విషమ పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు, మనం హిజ్కియా మాటలు వినవలసిన అవసరం ఉంది:

> మీరు దిగులు పడకుడి, ధైర్యము విడువకుడి; అష్షూరు రాజుకైనను అతనితో కూడనున్న సైన్యమంతటికైనను మీరు భయపడవద్దు, అతనికి కలిగియున్న సహాయము కంటె, ఎక్కువ సహాయము మనకు కలదు. మాంస సంబంధమైన బాహువే అతనికి అండ, మనకు సహాయము చేయుటకును మన యుద్ధములను జరిగించుటకును మన దేవుడైన యెహోవా మనకు అండగా ఉన్నాడు ... (2 దినవృత్తాంతములు 32:7, 8ఎ).

అదే విధంగా పౌలు "దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధియెవడు" (రోమీయులకు 8:31బి) అని చెప్పాడు.

### వ్యక్తిగత విపత్తు

హిజ్కియా జీవితములో మరొక విపత్తు 2 రాజుల గ్రంథములో తెలియజేయబడినది. ఈ సంఘటన పూర్తి వ్యక్తిగత విపత్తు: "ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా అతని యొద్దకు యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా" (2 రాజులు 20:1). మనకు వలెనె హిజ్కియా ప్రతిస్పందించాడు:

> అతడు తన ముఖము గోడతట్టు త్రిప్పుకొని యెహోవా, యదార్థహృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసుకొనుమని – హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను (20:2, 3).

అతడు విపత్తు నెదుర్కొన్నప్పుడు, అతని వాడుక చొప్పున, దేవుడు ఆ సమస్యను గూర్చి జాగ్రత్త తీసుకొంటాడని నమ్మి, హిజ్కియా దేవుని వైపునకు తిరిగాడు.

అతని రోగము విషయములో, దేవుడు యెషయాకు సందేశాన్నిచ్చాడు:

> నీవు తిరిగి నా ప్రజలకు అధిపతియైన హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము – నీ పితరుడైన దావీదునకు దేవుడగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా – నీవు కన్నీళ్లు

> విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరంచి యున్నాను; నేను నిన్ను బాగు చేసెదను; మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు. ఇంకా పదునైదు సంవత్సరములు ఆయుష్యను నీకిచ్చెదను; మరియు నీ నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును ఈ పట్టణమును నేను కాపాడుచు, నిన్నును ఈ పట్టణమును అష్షూరు రాజు చేతిలో పడకుండ నేను విడిపించెదను (20:5, 6).

తాను స్వస్థపరచబడతాడనుటకు, హిజ్కియా సూచనను అడిగాడు, నీడ పది మెట్లు వెనుకకు జరుగును (20:8–11)[7] అది నీకు సూచనగా ఉంటుందని దేవుడు చెప్పాడు. యెషయా సూచనల ప్రకారము అంజూరపు పండ్లముద్ద హిజ్కియా పుండు బాగగునట్లు దాని మీద ఉంచారు (20:7). హిజ్కియా తన విశ్వాసాన్ని దేవునియందుంచాడు, అతడు ప్రార్థించాడు, దేవుడతని ప్రార్థన విన్నాడు!

## నేటికి సందేశము

హిజ్కియా వ్యాధి మరియు ప్రార్థన నుండి మనమేమి నేర్చుకొనగలము? ఒక వేళ ఈ పాఠం నేర్చుకోవటం తేలికగా ఉంటుందేమో: మనము దురవస్థలో ఉన్నప్పుడు – రోగగ్రస్తులమై యున్నప్పుడు – సమస్యలలో ఉన్నప్పుడు లేక వ్యక్తిగత విపత్తు నెదుర్కొంటున్నప్పుడు – ఎవరైతే దేవునియందు నమ్మిక యుంచుతారో వారు తప్పనిసరిగా దేవుని వైపునకు తిరుగుతారు. హిజ్కియాలాగ మనము సహాయము కొరకు, ప్రమాణ పూర్వకంగా ఆయన చిత్తాన్ని చేయుటకు ప్రయత్నించి – ఆయనకు మొఱ్ఱపెట్టాలి. ఇంకా దేవుడు మన ప్రార్థనలు విని హిజ్కియా ప్రార్థనలకు ప్రతి ఫలమిచ్చినట్లే, మన ప్రార్థనలకు ప్రతి ఫలమిస్తాడు. అద్భుతాలు చేయబడటం కాని, హిజ్కియాతో దేవుడు మాట్లాడినట్లు ఆత్మపూర్ణులైన ప్రవక్తల ద్వారా మాట్లాడటం కాని, లేక దేవుడు ప్రత్యక్షంగా మాట్లాడటం కాని నేడు మనం చూడగలము. అయినప్పటికి, మనం ప్రార్థన చేయాలని ఆయన కోరుతున్నాడు, మరియు మన ప్రార్థనలకు ఆయన జవాబిస్తాడు. హిజ్కియా ప్రార్థనను బట్టి దేవుడు అతని జీవితానికి పదిహేను సంవత్సరాలు జత చేశాడు. మన ప్రార్థనల ద్వారా కూడ దేవుడు మన జీవితాలలో సంవత్సరాలను కలుపుట సాధ్యమే.

మరి రెండు గమనికలు జత చేయవలసి యున్నది. (1) హిజ్కియా దేవునియందు నమ్మికయుంచి, తన జీవితమంతా ఎడతెగక ఆయనకు విధేయుడై యున్నాడు కాబట్టి దేవుడు అతని ప్రార్థనలకు జావాబిచ్చాడు. ఎవరైతే వారి జీవితాలను దేవునికి లోబరచారో, మరియు ఆయన చిత్తాన్ని ఎవరు వెదకరో, వారి ప్రార్థనలకు దేవుని ద్వారా జవాబు దొరకుతుందని వారు ఎదురు చూడకూడదు. (2) దేవుడు మన ప్రార్థనలకు జవాబిస్తుండగా, ఆయన ప్రతి సారి అవును అను విధంగా మనకు జవాబివ్వడు. కొన్ని సార్లు ఆయన "లేదు," "కాదు" అని చెప్పుట ద్వారా జవాబిస్తాడు. మన కోరికలను ఆయన తగ్గించినప్పుడు, మనకు మరియు ఆయన పక్షంగా ప్రతికూల జవాబే బహుశా మంచిదనవచ్చును.

వాస్తవానికి, బదులివ్వబడిన హిజ్కియా ప్రార్థన ఆ సత్యము యొక్క ఉదాహరణను అందించవచ్చును. హిజ్కియా మరణించినప్పుడు, అతని కుమారుడు మనష్షే రాజయ్యాడు. మనష్షే రాజైనప్పుడు పండ్రెండు సంవత్సరముల వాడు. కాబట్టి, అతడు హిజ్కియాకు దేవుడు జత చేసిన పదిహేను సంవత్సరముల కాలములో పుట్టాడు. హిజ్కియా తన రోగముచేత మరణించినట్లయితే, మనష్షే అసలు పుట్టి ఉండేవాడే కాదు. యూదా జీవితములో వ్యత్యాసాన్ని

కలిగించే అవకాశం మనష్షే కలిగియున్నాడు. అతని జీవితపు మొదటి భాగములో అతడు నీతిపరుడుగా ఉండుటలో తప్పిపోయాడు, చివరి సంవత్సరాలలో దేవుని వైపు తిరిగినప్పటికి, యూదా నాశనాన్ని ముద్రించాడు.

## ముగింపు

హిజ్కియా తన విశ్వాసాన్ని దేవునియందు, దేవుని చిత్తమందు ఉంచాడు మరియు ఆయన ధర్మశాస్త్రానికి విధేయుడైనాడు; ఫలితం దేవుడతనిని దీవించాడు. 2 రాజుల గ్రంథకర్త ఇలా వ్రాశాడు, "యెహోవా అతనికి తోడుగా ఉండెను; తాను వెళ్లిన చోటునెల్ల అతడు జయము పొందెను" (2 రాజులు 18:7ఎ; మరియు చూడము 18:8; 2 దినవృత్తాంతములు 32:27-30). హిజ్కియా నుండి మనం, పూర్ణముగా దేవునియందు నమ్మిక యుంచుట మరియు ప్రతి విషయంలోను ఆయన చిత్తాన్ని వెదకుట నేర్చుకొందము. ఎలాంటి కష్టాల మనం ఎదుర్కొన్నప్పటికి, మనం దేవుని వైపు తిరగాలి ఆయనయందు నమ్మిక యుంచాలి. చివరిలో ఆయన మనలను అధికంగా దీవిస్తాడు.

హిజ్కియా కథనుండి మనం మరికొంత నేర్చుకొన వచ్చును. అభివృద్ధి హిజ్కియా చేసిన పొరబాటుకు సహాయపడినట్లు చూడవచ్చును. హిజ్కియా తన రోగం నుండి బాగుపడిన తరువాత, బబులోను రాజైన మెరొదొాతు బలదాను నుండి అభినందనలు తీసుకువచ్చిన రాజ ప్రతినిధులను అతడు చేర్చుకొన్నాడు. వారతనితో కలిసి చూచుచుండగా, హిజ్కియా తన ఇంటిలోని సంపద నంతటిని వారికి చూపించాడు (2 రాజులు 20:12, 13). అతడు చేసిన దానిని బట్టి ప్రవక్తయైన యెషయా అతనిని నిందించి ఈ విధంగా ప్రకటించాడు:

> "అంతట యెషయా హిజ్కియాతో ఇట్లనెను - యెహోవా సెలవిచ్చు మాట వినుము - వచ్చు దినములలో ఏమియు మిగులకుండ నీ నగరునందున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినదంతయును బబులోను పట్టణమునకు ఎత్తుకొని పోబడునని యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్ర సంతును ... వారు తీసుకొని పోవుదురు" (2 రాజులు 20:16-18ఎ).

హిజ్కియా తన సమాధానమును యెషయాతో ఇలా చెప్పాడు, "-నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞచొప్పున జరుగుట మేలే, నా దినములో సమాధానము సత్యము కలిగిన యెడల మేలేగదా" (2 రాజులు 20:19). హిజ్కియా నిర్లక్ష్యవైఖరి అభినందించదగినది కాదు; మనకేమి జరుగుతుందో అని మనవరకే కాక, రాబోయే తరములలో కూడ ఏమి జరుగబోతుందో అని మన సంబంధం ఉండాలి. అయినప్పటికి, బబులోను వారికి హిజ్కియ తన సంపదను చూపుట కేవలము అవివేకమని మనం ముఖ్యంగా గుర్తించాలి. ఈ చర్య హిజ్కియా గర్వమునకు సంబంధం కలుగజేసినది (2 దినవృత్తాంతములు 32:25, 26).

రాజు హృదయములోనికి గర్వము వచ్చిందని మనము ఆశ్చర్యపోనవసరంలేదు; అతడు దేవునికి విధేయత చూపాడు, దేవుడతనిని అధికంగా దీవించాడు. అతని సంపదను చూపించుకొను అతని కోరికను అర్థం చేసుకొనవచ్చును. హిజ్కియా కథలో మన కొరకివ్వబడిన సందేశం ఇది: మనం దేవునియందు నమ్మిక యుంచి తత్ఫలితంగా దేవుని చేత దీవింపబడతామని నమ్మాలి (కచ్చితంగా భౌతిక సంపదలతో కాదు) దేవుడు మననలా దీవించినందుకు మనమెప్పుడు గర్విష్టులమో, అహంకారులమో కారాదు. దానికి బదులు,

ఆయన మనకు ఆజ్ఞాపించినవన్నియు చేసిన తరువాత, మనమింకా, "నిష్ప్రయోజనమైన దాసులము" (లూకా 17:10) అని గుర్తించి మనలు మనం తగ్గించుకొని ఉండాలి.

చివరిగా, మనలో ప్రతి ఒక్కరము, "నేను హిజ్కియా లాగా దేవుని అనుసరించి ఆయన ఆజ్ఞలను పాటిస్తున్నానా?" అని ప్రశ్నించుకోవాలి. నీవలాలేనట్లు కనుగొనబడినట్లయితే, అప్పుడు నీవు నీ జీవితాన్ని దేవునితో సరిగా ఉంచుకొనవలసిన అవసరం ఉంది.

---

సూచనలు

[1]హిజ్కియా ఇరవై తొమ్మిది సంవత్సరములు పరిపాలించాడనేది స్పష్టమైనప్పటికి (2 రాజులు 18:2), తన పరిపాలనకు ఇవ్వబడిన తారీఖుల వేరుగా ఉంటాయి. ఈ ధ్యానములో వాడబడిన తారీఖు క్రీ.పూ. 715–686, నుండి తీసుకొనబడినవి, Edwin R. Thiele, *A Chronology of the Hebrew Kings* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 76-78. మరొక సాధ్యత ఏమంటే, అతని తండ్రియైన ఆహాజుతో కలిసి కొన్ని సంవత్సరాలు పరిపాలంచాడు కాబట్టి అతని పరిపాలన క్రీ.పూ. 727–698 మధ్య ఉండి ఉంటుంది. (James C. Moyer, "Hezekiah," *Mercer Dictionary of the Bible*, Watson E. Mills, gen. ed. [Macon, Ga.: Mercer University Press, 1991], 379.) [2]అతని ముందు పరిపాలించిన ఆహాజు దేవుని మందిరపు ద్వారములు మూసివేశాడు కాబట్టి, హిజ్కియా "యెహోవా మందిర ద్వారములు" తెరువవలసిన అవసరం వచ్చింది (2 దినవృత్తాంతములు 28:24). [3]ఒక వేళ, హిజ్కియా మతపునరుద్ధరణ, ముఖ్యంగా అతడు ఉత్తర గోత్రాలవారిని యెరూషలేములోని పస్కా పండుగకు ఆహ్వానించటం, యూదా జాతీయతను తిరిగి బ్రతికించుకొనుటకు మరియ యూదలు స్వతంత్ర్యాన్ని ప్రకటించుటకు చేసిన ప్రయత్నాలను అష్షూరు దృష్టించింది. 2 దినవృత్తాంతములు 32:1–8 ప్రకారం, హిజ్కియా పట్టణమును తిరిగి నిర్మించాడు మరియు సైన్యాన్ని విస్తరించుకొన్నాడు. [4]"యుద్ధములో రెండు వైఖరులను ఏకము చేయుటలో కొందరు పండితులు కష్టాన్ని ఎదుర్కొన్నారు (హిజ్కియా కప్పము చెల్లించినప్పటికి, సన్హెరీబు యెరూషలేము పైకి దండెత్తాడు), రెండవ రాజుల గ్రంథకర్త రెండు సైనిక చర్యల వృత్తాంతములను సంక్షిప్తము చేసి, ఒక దానిని క్రీ.పూ. 701లో, ఇది సన్హెరీబు చరిత్ర గ్రంథములో కూడ దాఖలు చేయబడినది, రెండవది కొంతకాలము తరువాత క్రీ.పూ. 688లో సూచించాడు" (Charles F. Pfeiffer, *Old Testament History* [Grand Rapids, Mich.: Baker Book House, 1973], 368). John Bright లో కూడ ఇదే సూచన ఇవ్వబడినది, "Excursus I: The Problem of Sennacherib's Campaigns in Palestine," *A History of Israel* (Philadelphia: Westminster Press, 1959), 282-87. [5]"రబ్షాకే" అని వ్యక్తిగత పేరు కాదు, అది బిరుదు. [6]రబ్షా ఒప్పింపజేయబడిన ప్రసంగం అలంకారిక మని మనం గుర్తించాలి (ఒప్పించే కళ) మరియు దుష్ట ఉద్దేశానికి మరియు మంచి హేతువునకు కూడ ఈ తర్కాన్ని ఉపయోగించవచ్చును. ఒప్పించేలా చేయబడిన వాగ్వివాదం కచ్చితంగా సత్యమై యుండదని మనం ఎరుగవలసిన అవసరం ఉంది; అది తప్పుడు ఉద్దేశాల మీద ఆధారపడి ఉండవచ్చును. అబద్ధీకులు బాగా ఒప్పించగలుగుతారు. [7]నీడ కదలడం స్పష్టంగా సమయాన్ని గూర్చి చెప్పవల్లపడనిది. కొందరు అది నీడ గడియారపు నీడ అని ఆలోచించారు; సూచించినట్లు, కొందరు మెట్ల మీద నీడ సమయాన్ని తెలుపుతుందని నమ్ముతారు. నీడ ముందునకు కాక వెనుకకు పోవుట అద్భుతము అది దాదాపు స్పష్టంగా స్థానికమైన అద్భుతం. (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary,* vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 274.)